ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥ 15 4-00
100 అం 12 నెలలు „ 3-00
కంపెనీలు, టెండరు, కోర్టు నోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „ 4-00

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు 2-50

110247

సంపుటి: 2 సంచిక 120 * సికిందరాబాద్, 2-2-1962 శుక్రవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

తెలంగాణాలో విద్యుచ్ఛక్తి రేషనింగ్: సరఫరా 20 శాతం కోత

ఏప్రిల్‌నుంచి అమలుజరపనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

కోటాను అధిగమించే వినియోగదార్లకు సప్లయి నిలిపివేయగలమని హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి రేషనింగ్‌ను అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినది.

1962 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఇళ్ళలోను సినిమాలలోను, దుకాణాలకు, ఇతర సంస్థలకు వినియోగించే విద్యుచ్ఛక్తి 20 శాతం తగ్గించడం జరుగుతుంది.

వినియోగదార్లు గత 12 నెలల్లో వినియోగించిన విద్యుచ్ఛక్తికంటే 20 శాతం తగ్గింపు వారికి కోటాగా నిర్ణయిస్తారు. ఆ కోటాను మించి విద్యుచ్ఛక్తి వాడుకొన్నవారికి మొదట్లో హెచ్చరిక చేస్తారు. ఆ తర్వాతకూడా వాడకం తగ్గించకపోతే వారి కనెక్షన్ కోసేస్తారు.

పెద్ద పారిశ్రామిక సంస్థల విషయంలో విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్ వారి అవసరాలను, సంస్థను ఎంతవరకు తగ్గించవచ్చునన్న విషయాన్ని పరిశీలిస్తారు. వీటి విషయంలో 20 శాతంకాని, అంతకు తక్కువకాని తగ్గించవచ్చే సాయంకాలం 6 నుంచి 10 గంటలవరకు దానిని అమలు పరుస్తారు. అయితే ఇతర వేళల్లో తమకోత మేరకు విద్యుచ్ఛక్తిని ఆ సంస్థలు వినియోగించుకోవచ్చు.

ఉత్పత్తి పరిశ్రమలకు ఉద్దేశించినవేవో ఈ కోతలు అమలు పరుస్తారు. పెద్ద పరిశ్రమలు అవసరాలు పరిశీలన జరగటానికి సమయ పడుతుంది గనుక వాటి విషయంలో కోత 1962 ఏప్రిల్ నుంచి అమలు జరగకపోవచ్చు. కొంత కాలం తర్వాత జరగవచ్చు.

రాష్ట్ర విద్యుత్ అధికార ప్రతినిధి నేడీ విషయం విలేకరులకు ప్రకటిస్తూ, విద్యుచ్ఛక్తి వాడకంలో 20 శాతం తగ్గించు

(మిగతా 4 వ పేజీలో)

వినియోగదారులకు బోర్డు విజ్ఞప్తి

హైదరాబాదు ఫిబ్రవరి 1

విద్యుచ్ఛక్తిని వినియోగించుకొనే వేళలో సాధ్యమైనంత తక్కువగా వాడుకోవాలని తెలంగాణా ప్రాంతం వారికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుచ్ఛక్తి బోర్డు ఒక విజ్ఞప్తి చేసింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఎంతకృషి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయినదనీ, అదీకాక విద్యుచ్ఛక్తి వినియోగం రోజురోజుకూ అధికమవుతున్నదనీ, సాయంత్రం 6 గం. 9 గం నుంచి రాత్రి 9 గం. వరకైతే వినియోగాన్ని తగ్గించాలనీ, ఈ విషయంలో వాడుక దారులు సంపూర్ణ సహకారం అత్యంతావశ్యకమనీ ఆ విజ్ఞప్తిలో ఉన్నది. అవసరమైన లైటులనే వాడుతూ, అవసరం లేనివాటిని వాడక పోవడం ద్వారా గణనీయమైన విద్యుచ్ఛక్తిని తగ్గించవచ్చునంటారు.

బహిరంగ వీధిలో కూడా వీలుగా వినియోగించుకోవడం ద్వారా ఈ విషయంలో సహాయ పడాలన్నారు.

విద్యుచ్ఛక్తి అధికంగా వినియోగమయ్యే సాధనాల సమయాలలో వీలు, మధ్యమ స్థాయిలో వినియోగించుకొనే వాడుక వేళలాదివి పేర్కొన్నారు. ఈ వేళలలో విద్యుచ్ఛక్తి వాడుకనే కొద్దిమంది కూడా అడవవద్దా? చెల్లించాలనీ, కూడా ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

మేయర్ ఎన్నికను వాయిదా వేయవచ్చా?

నాగపూర్, ఫిబ్రవరి 1

మేటా జరగవలసిన మేయర్ ఎన్నికను వాయిదా వేయడం వెనక వేరకటంటూ ఒక వన్ను చెల్లింపు దారు ఒకరు, నాగపూర్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రతివక్షనాయకుడు దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్లను మహారాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి నేడు సవరణకు స్వీకరించినది. నాగపూర్‌లో మేయర్ ఎన్నిక గత నెలలో జరగ వలసినది.

ఇప్పట్లో భారత పర్యటన జరపే అవకాశంలేదు

నేపాల్‌రాజు ప్రకటన

ఖట్మండు, ఫిబ్రవరి 1

ఇప్పట్లో భారతదేశాన్ని సందర్శించవలసినంత లేదని నేపాల్ రాజు మహేంద్ర నేడు వెల్లడించినట్లు నేపాలీ రేడియో ఒక వార్తను ప్రసారం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ పరిశ్రమన ఆనే విషయంపై చర్చ గోష్ఠిని ఈ నెల, 1వ తేదీన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్ పి. పాయ్ ప్రారంభించినప్పటి దృశ్యం

మోలటోవ్‌కు గుండె జబ్బు

అనువత్రిలో చికిత్స

పొందుతున్నట్టు వార్త

మాస్కో, ఫిబ్రవరి 1

సోవియట్ యూనియన్ మాజీ విదేశాంగ మంత్రి మోలటోవ్ హృద్రోగ కారణంగా ప్రస్తుతం అస్వస్థతతో ఉన్నారని, విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ వర్గాలవారు ఇంకా ఈ శ్రీఘ్రవిధంగా తెలిపారు. గత వారంరోజుల నుంచి శ్రీ మోలటోవ్ అస్వస్థత ఉన్నదు. అయితే ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఏమీలేదు. ఆయనకు త్వరగా ఆ స్వస్థత చేకూరి అస్వస్థత నుంచి బైటపడతారు.

రేడియోలో ఎన్నికల ప్రసారాలు ప్రతిపాదనకు స్వస్తి

కాలపరిమితి గురించి రాజకీయపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరదని ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ప్రసారకాలం కేటాయింపు విషయంలో వివిధ రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరని కారణం రేడియోద్వారా ఎన్నికల ప్రచారానికి వీలుకల్పించే పథకానికి స్వస్తిచెప్పినట్టు ఎన్నికల కమీషన్ నేడిక్కడ ప్రకటించినది.

బాంగ్రెసుపార్టి మాచేసిన సూచనల ప్రకారం ఒక్కొక్క రాజకీయ పక్షానికి 15 నిముషాల వంతున ప్రసారాన్ని పదుస రోజులలో కేటాయించాలని కాని అధికార పక్షం ప్రతి పక్షాల విమర్శలకు సమాధానం చెప్పే నిమిత్తం ఆకాశవాణి నుంచి 16 నిముషాలు అదనంగా ఉండాలని పేర్కొన్నది. ఈమేరకు పార్టీలకు తగిన తగ్గింపు ఇవ్వాలని ఆ పార్టీలు ఎన్నికల కమీషన్ వారికి విజ్ఞప్తి చేయటం జరిగింది.

30వ తేదీలోగా అంగీకారాన్ని తెలపవలసిందిగా పార్టీలకు కోరటం జరిగింది. వారు ఆమోదించిన పక్షంలో రాష్ట్రాలలో కూడా ఇదే ఎద్దతిలో ఎన్నికల ప్రచార ప్రసారాలకు వీలు కల్పించాలని సంకల్పించడ జరిగింది.

ప్రజా సోషలిస్టు, స్వతంత్ర పార్టీలు ఈ ఏర్పాటుకు అంగీకరించినట్టు తెలియజేసాయి. సోషలిస్టు పార్టీనుంచి సమాధానం లేదు - కమూనిస్టుపార్టి ఈ పథకం పనికిరాదని వ్యతిరేకిస్తూ, పార్లమెంటులో ప్రధాన పతి క్షమైన తమ పార్టీకి అధికార పక్షానికి ఉన్నట్టే సమాధానం చెప్పేందుకు వీలు ఉండాలని కోరినవి. కాంగ్రెస్ మాదిరిగా అన్ని పార్టీలకు రెండుసార్లు ప్రసారాలు చేసే వీలుఉండాలని జన సంఘం కోరినది.

ప్రధాన రాజకీయపక్షాలమధ్య ఏకీభావంకుదిర్చి అవకాశాలు లేకపోవటంతో పథకానికే స్వస్తి చెప్పటం జరిగినదని ఎన్నికల కమిషన్ నేడు కడుదల చేసిన అధికార పత్రికలో పేర్కొన్నది.

కర్నూలు బాష్పవాయు ప్రయోగంలో 18 మందికి గాయాలు

అధికార సమాధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

కర్నూలులో కాలేజి విద్యార్థులపై పోలీసులు నిన్న జరిపిన బాష్పవాయు ప్రయోగంలో 15 మంది విద్యార్థులు, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళు మొత్తం 18 మంది గాయపడారని నేడిక్కడ అందిన అధికార సమాధానాన్ని బట్టి తెలుస్తున్నది.

24 విద్యార్థినీయులను పోలీసు అరెస్టు చేశారు. దొమ్మీకి దిగారని, ప్రభుత్వోద్యోగులపైన విద్యార్థులు అల్లరి చేయటం ఏర్పరచారని వారిపై కేసు పెట్టారు.

పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉన్నట్టు తెలుస్తున్నది.

ఇండియా, చైనాలమధ్య యుద్ధం సంభవం

గుంటూరు, ఫిబ్రవరి 1

అక్షగహణమవుతుందని ఏర్పడినన్న సమయములో నిన్నటి నెం 2, 3, తేదీలలో భారత-చైనా దేశాలమధ్య యుద్ధం సంభవించవచ్చునని, అలలు, పరదల ప్రమాదంకూడా ఏర్పడవచ్చునని, ఇక్కడ రోటరీక్లబ్బులో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ హిందూ కాలేజీకి చెందిన వైస్ ప్రిన్సిపాలు అన్నారు. పెసిఫిక్ సముద్ర ప్రాంతములో సంభవించవచ్చు ఈ గ్రహకూటమి వలన అక్కడ అసాధారణ మైనభూకంపాలు ఏర్పడ వచ్చునని కూడా వారు అన్నారు.

నదీజలాల సమస్య:

మద్రాసుకు వాటా ఉన్నదనడం హేతు విరుద్ధం

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 1

కృష్ణ, గోదావరి నదీజలాలకు సంబంధించిన సాంకేతిక విషయాలను గుల్హాతీకమీషన్‌తో చర్చించేనిమిత్తం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు యీ నెల 15 వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్నట్టు తెలుస్తున్నది.

ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ కృష్ణ, గోదావరిజలలో తనకు వాటాఉన్నదనే మదరాసు వాదాన్ని ఆంధ్రప్రభుత్వం అంగీకరించదని కూడా చెప్పారు.

నదీజలాల ఎంపిఐటి సంబంధించిన సాంకేతిక విషయాలను గుల్హాతీకమీషన్‌తో చర్చించే నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు ఈ నెల 15 వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్నారు.

నదీజలాల పంపిణీ వివాదంపై చర్య జరపడానికి, గుల్హాతీకమీషన్ రెండు సమావేశాలు జరగగలవని, అనేదన ఒక ఏటి సమావేశాన్ని ఉదయమండలంలో జరపగలదని, ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఉదకమండలంలో జరిపే సమావేశానికి ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాల ప్రతినిధులు దరూ హాజరు కాగలరని కూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కృష్ణ, గోదావరి నదీ జలాలలో తమకు వాటా ఉన్నదనే మదరాసు రాష్ట్రం వాదాన్ని గురించి మీరేమంటారని, ఎత్తికా విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయం గుల్హాతీ కమిషన్ పరిశీలనా లోనిది ఒకటికాదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. కృష్ణాగోదావరి నదీ జలాలలో తనకు వాటా ఉన్నదనే మదరాసు వాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించదని కూడా ఆయన అన్నారు. ఇకదుకు ఆయన కారణాలు వివరిస్తూ, మదరాసు రాష్ట్రం ఈ నదుల పరీవాహ ప్రాంతంలో లేదనీ, ఆ తేలాకు ఈ నదుల పరీవాహ ప్రాంతాలలో ఉన్న రాష్ట్రాల అవసరాలు తీర్చడానికి నదీజలాలు పూర్తిగా సరిపోవనీ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి సమావేశం ప్రారంభం

ఐక్యరాజ్య సమితి ఫిబ్రవరి 1

కాశ్మీర్ సమస్యపై పరిశీలనకు గాను ఈ రోజు మధ్యాహ్నం (1-30 గంటలకు) భద్రతా మండలి సమావేశం ప్రారంభమైనది. అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ అధ్యక్షత వహించారు.

బ్రిటన్, చిలీ, చైనా (ఫార్మోజా), (ఫ్రాన్స్) ఘనా ఐర్లాండ్, రుమేనియా, సోవియట్ యూనియన్, అంటే రెండవ వెనిజులా దేశాల ప్రతినిధులు హాజరైనారు.

చర్చ జరగకుండానే ఎజెండా ఆమోదించబడినది.

పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫరుల్లాఖాన్ వివాదానికి ఒక పార్టీ ఓటు హక్కులు లేకుండా కౌన్సిల్ సమావేశానికి హాజరైనారు.

భారత ప్రతినిధి శ్రీ వి. ఎన్. దూసు కూడా అదే షరతుకు లోబడి సమావేశానికి అహ్వానించారు.

వారిద్దరు వాళ్ళం ఆకారంలో ఉన్న మండలి సమావేశం బల్ల ముందు కూర్చున్నారు.

మొదట సర్ జఫరుల్లాఖాన్ మాట్లాడారు. తమ ప్రభుత్వానికి విజయం అందోళన కలిగినవ్వు. ఈ విషయాన్ని గురించి చెప్పేముందు ఈ సమస్య పూర్వ చరిత్ర కొంత చెబుతానని అన్నారు.

జీపు ప్రమాదంలో శాసనసభ్యునితో సహా ముగ్గురిమరణం

ఆదిలాబాదు జిల్లాలో

దుస్సంఘటన

హైదరాబాదు, ఫిబ్రవరి

గత నెల 30 వ తేదీన ఆదిలాబాదు జిల్లాలోని ఆసిఫాబాద్ తాలూకాలో కోగ్గు వద్ద ఒక జీపు వద్ద జీపుకా మనుషులు తిరుగుతూ ఉండగా ప్రమాదం జరిగి, మహారాష్ట్ర రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ రామచంద్రరావు దోస్తే మరణించినట్టు మరి జీ. దాం. ఈ జీపుకాళ్ళలో మొత్తం 7 గురు వ్యక్తులున్నారు. వారు వంతెనల మలుపులో ప్రమాదంజరిగి జీపులోపల పడిపోయింది.

జీపులో ఉన్నవారు శ్రీయుతులు అబ్దుల్ వకీ (ఆసిఫాబాద్) రామచంద్రరావు దోస్తే, శ్రీ దౌజీ (కాంట్రాక్టరు) శ్రీ అలీక్ (రెవెన్యూ ఇన్స్పెక్టర్) ఖలీల్ అహమద్, (వ్యవసాయదారుడు) షేక్ ఇమామ్ పాటిల్ (డ్రైవర్) శ్రీ రామచంద్రరావు దోస్తే, శ్రీయుత దౌజీ. ప్రమాదం జరగగానే మరణించారు. షేక్ ఇమామ్ అబ్దుల్ వకీ ఆసిఫాబాద్ ఆస్పత్రి చేర్చబడ్డారు. షేక్ ఇమామ్ ఆస్పత్రిలో మరణించారు. మహారాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ రామచంద్రరావు, ఎన్నికలలో కూడా పోటీచేస్తున్నారు. ప్రమాదం విషయమై వివరాలు తెలుస్తున్నాయి. ప్రమాదం జరుగుతున్నది.

హైదరాబాద్‌కు శ్రీ సంజీవరెడ్డి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 1

కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తమై విమానంలో నేడిక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో మహారాష్ట్రమంత్రి హైదరాబాద్ విమానాశ్రయ అధ్యక్షుడు శ్రీ రెడ్డికి స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ నేతలకు గౌరవ వందనం సమర్పించింది. ఆ విందన శ్రీ రెడ్డి పట్టణ ముఖ్యులతో ఉరేగింపుగా.

గ్రామాధికార్లఉద్యమం రాయలసీమకువ్యాప్తి

విశాఖలో ఉచ్ఛస్థాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఇంతవరకు సర్కార్ జిల్లాలలోను, నెల్లూరు జిల్లాలోను మాత్రమే జరుగుతున్న గ్రామోద్యోగుల సహాయ నిరాకరణోద్యమం ఇప్పుడు అనంతపురం జిల్లాకు కూడా ప్రాకింది.

అనంతపురం జిల్లాలో వి. 74 గ్రామాలలో గ్రామాధికారులు కిస్తు వసూళ్ళు ఎన్నికల పనుల నిలుపు చేసినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి చెందిన ఒక అధికార వార్త తెలుపుతున్నది.

ఇంతే కాకుండా, కర్నూలు జిల్లాలోని ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాల గ్రామాధికారులు సమిష్టి సమావేశమైనట్టి మంచి ఉద్యమములో చేరడానికి నిశ్చయించినట్టుగా కూడా ఈ వార్త తెలియజెప్తున్నది. అయితే వారు ఉద్యమంలో చేరినదీ లేనిదీ తెలిపే వార్తలు నేటి సాయంత్రం వరకు ఏమీ అందలేదు. విశాఖ జిల్లాలో మాత్రం ఉద్యమం ఉచ్ఛస్థాయిని అందుకొన్నదని అధికార వర్గాల వారు చెబుతున్నారు. విశాఖ జిల్లాలో మొత్తం 1103 మంది మునసబులు 773 మంది కరణాలలోను, 1018 మంది మునసబులు, 717 మంది కరణాలు ఉద్యమంలో చేరారు.

గుంటూరు జిల్లాలోని 1110 మంది మునసబులు 1032 మంది కరణాలలోను, 252 మంది మునసబులు, 282 మంది కరణాలు మాత్రమే ఉద్యమంలో చేరారు. పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు తాలూకాలలో మాత్రమే ఉద్యమం సాగుతున్నది ఏలూరు తాలూకాలో 463 గ్రామాలలో గ్రామాధికారులు మాత్రమే ఉద్యమంలో పాల్గొంటున్నారు.

తాడేపల్లిగూడెం తాలూకాలో 238 మంది పోలవరం తాలూకాలో 289 మంది. చింతలపూడిలో 111 మంది గ్రామాధికారులు ఉద్యమంలో పాలొంటున్నారు కొవ్వూరులో భీమవరం, తణుకు, తాలూకాల గ్రామాధికారులు ఉద్యమంలో పాల్గొనలేదు. తెలంగాణా ప్రాంతంలోని గ్రామాధికారులు కూడా ఉద్యమంలో పాల్గొనలేదు.

బల్గేరియా వైమానికునిపై గూఢచర్యనేరం

బారి (అగ్నేయ ఇటలీ) ఫిబ్రవరి 1

గత నెల 20వ తేదీన ఇక్కడి నాటోసైనికదళం సమీపంలో పడిపోయిన బల్గేరియన్ యుద్ధ విమాన బోధకుడు నికోలెవ్ నెంబ్ మిఖయ్ సోలా కోవ్‌పై గూఢచర్యం జరిపినట్టు నేరం ఆరోపణ జరిగింది.

మైసూర్‌లో 34 మంది కాంగ్రెస్‌వాదుల బహిష్కరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 1

రానున్న ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులపై స్వతంత్రులుగా పోటీచేస్తున్న 34 మంది కాంగ్రెస్ వాదులను 6 సంవత్సరాలు పార్టీనుంచి బహిష్కరించినట్టు మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేడొక ప్రకటన చేసింది.

నోబెల్ శాంతి బహుమతికి భారతీయుని పేరు సూచన

స్టాక్‌హోమ్, ఫిబ్రవరి 1

ఇండియన్ సివిక్ ఫ్రీడమ్ డాక్టర్ రాజా బి. మాజీక్యానికి ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి, ఇవ్వాలని స్వీడిష్ పార్లమెంటు సభ్యులు సూచించారు.

మరి 7 గురు కాంగ్రెస్ వాదుల బహిష్కరణ

పి. సి. సి. ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 1

అధికార అభ్యర్థులపై పోటీ చేస్తున్నందుకు మరి 7 గురు కాంగ్రెస్ వాదులను సంస్థ నుంచి 6 సంవత్సరాల పాటు బహిష్కరించినట్టు పి. సి. సి. నేడు ప్రకటించింది

ఈ 7 గురితో అరవై ఇప్పటికి మొత్తం బహిష్కరించబడిన కాంగ్రెస్ వాదులు 70 అయింది.

బహిష్కరించబడిన కాంగ్రెస్ వాదుల పేరు: శ్రీయుతులు పోతేశ్వరరావు (పిడ్డిపేట), కె. రాజిరెడ్డి (కామారెడ్డి) పి. శంకరయ్య (కామారెడ్డి) కె. నారాయణరావు (కామారెడ్డి) సి. లాలిరెడి (పులివెర్ల) జి. రామచంద్రయ్య (దొమ్మలి).

సందర్శించండి!
అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
నేడు స్త్రీలకు ప్రత్యేకం
ప్రదర్శనంలోనికి స్త్రీలనుమాత్రమే రానిస్తారు
స్టాలు హోల్డర్లందరూ తమ తమ స్టాల్సుకు మధ్యాహ్నం 3-00 గంటలకు విచ్చేయాలి. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు పిల్లలను తీసుకువచ్చేవారందరూ తమ పేరును, పూర్తి చిరునామాను విలక్షణంగా వ్రాస్తూ ఒక కాగితాన్ని ప్రతి పిల్లవాని జేబులో ఉండవలసిందిగా కోరుతున్నాము

ఆంధ్రప్రదేశ్ యందలి గుంటూరు, కృష్ణా, తూర్పు, మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అధునిక పద్ధతులలో పొగాకు పదనపరచబడుతున్నది. సిగరెట్లను తయారుచేసే పరిశ్రమ వర్ధిల్లినదా పొగాకు పేరుమూలంగా పదనపరచబడే పరిశ్రమలు వేలకొలదీ ఈ జిల్లాలో యందంతటా పెక్కుల గుర్తింపబడియున్నవి. గుంటూరు, మచ్చ పత్రికయు ప్రాంతం. ఇవ్వనే వర్ధిల్లినా సిగరెట్ పొగాకును ఎగుమతి పరిశ్రమ, యునైటెడ్ కింగ్డమ్ రష్యా మరియు తదితర దేశములకు కొనుగోలు చేయబడుతున్నవి.

పొగాకు గాధ...5

పనామా
మంచి సిగరెట్ —
చివరిదమ్ము వరకూ మంచిది

కొండాయి-57
భారతదేశమందు ఇట్టి చరిత్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT. 705 TEL

పంచాంగం

శుక్రవారం
2–2–1962

శ్రీప్లవ సంవత్సర పుష్య బహుళ ద్వాదశి పగలు 2-37 వరకు, మూల పగలు 1-57 వరకు, వర్జ్యం పగలు 12-25 మొదలు 1-57 వరకు పునర్వర్జ్యం రాత్రి 10-49 మొదలు 12-18 వరకు. తదియ ద్వాదశి, తయోదశి

వ్యాపారస్తులకు:- వెంది బంగారాలు విరికడ వ్రత్తి నూలు తేజి, నూనె నునులు, తేజి, మసాలా పదార్థులు తేజి, ధాన్యాలు అమ్మకాలు తేజి.

రైతులకు:- నూతన ప్రారంభములకు మంచిదికాదు. గజతగాయిదాలు రావచ్చు ఎత్తులకుగాయాలు తగులకుండా జాగ్రత్త పడండి.

మంచిచెడ్డలు:- ప్రయాణాలకు, రత్నాలానాదేలకు వ్యవహారి పరిష్కారాలకు కోర్టువనులకు మంచిదికాదు కలహములు నష్టములు రాకుండా జాగ్రత్తవహించండి సద్య నేత్ర ప్రయాణాలు చేయవచ్చు

అదృష్ట వత్యలు 8 3 6

ఆంధ్ర భూమి

శుక్రవారం ఫిబ్రవరి 2 1962

విద్యుచ్ఛక్తి కొరత

రెండు సంఘటనలూ ఒకే రోజున జరిగాయి.

రెండూ రాష్ట్ర ప్రభుత్వపు అప్రమత్తతకూ, జాగరూకతకూ మచ్చుతునకలే జనవరి ఆఖరితారీకున రాష్ట్ర ప్రభుత్వపు సమాచార శాఖవారు 15 ప్రచార కరపత్రాలు వెలువరించారు వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని ముచ్చటగా ప్రజలకు వివరించే చిన్నచిన్న పుస్తకాలవి. నాటికి వెలలేదు గనుక అమూల్యమైనవని అనుకోవాలి. ప్రజలకు ఉచితంగా పంచిపెడతారట నరిగ్గా ఎన్నికల సమయంలో ఉచిత కరపత్రాలను విరివిగా పంచడం- ఆడీ ప్రభుత్వస్థాయిన— అదొక ప్రగతి.

ఆ కరపత్రాలలో ఒకదాని పేరు: "విరివిగా విద్యుచ్ఛక్తి" కవిత్వ ధోరణిలో ప్రారంభమైన ఆ పుస్తకంలో, పదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో సాధించిన అభివృద్ధి అంతా అంకెలతో సహా ఉంది: ఒకచోట యిలా వ్రాశారు: "విద్యుచ్ఛక్తిపొందే జనసంఖ్య 46,74000 నుండి 96,46 000 కు పెరిగింది. విద్యుచ్ఛక్తిపొందే పెద్ద పరిశ్రమలు 150 నుండి 352 అయాయి. ద్వితీయ ప్రణాళిక ఆరంభంలో 7 యూనిట్లున్న తలసరి విద్యుచ్ఛక్తి వాడకం ప్రణాళిక అంతానికి 15 యూనిట్లకు పెరిగింది....."

ఒక చెంప ఆ కరపత్రాన్ని విడుదల చేసిన రోజునే రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తరవు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ లో విద్యుచ్ఛక్తి సరఫరాలో తీవ్రమైన విషమ పరిస్థితి ఏర్పడడంచేత వచ్చే ఏప్రిల్ నుండి విద్యుచ్ఛక్తి సరఫరాను 20 శాతం తగ్గించి వేసింది. అనగా పారిశ్రామికులు తమ ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తక్షణం నాలుగింట ఒక వంతు తగ్గించుకోవాలి.

కరపత్రాన్ని చదువుకుని తియ్యని కలలు గనాలా? వాస్తవంలోకి దిగివచ్చి ఉత్తరువుచూసి నిస్పృహ చెందాలా? అరచేతిలో వైకుంఠాన్నిచూపే ఆ ప్రచార కరపత్రం ఏమిటి? ఇటుచూస్తే, ఎలక్ట్రిసిటీ వాడకంలో విషమ పరిస్థితి కోత. ఏమిటి? ఈ అవకతవక విధానానికి ఎవరు బాధ్యులు?

విద్యుచ్ఛక్తి కొరత మూలంగా రాష్ట్రంలో సిమెంటు ఉత్పత్తి రోజుకు రెండువందల టన్నులు తగ్గిపోతుందట. కొత్తగా నిర్మించబడిన కాగితం గుజ్జు ఫ్యాక్టరీలు పని ప్రారంభించవలసిన తరుణంలో ఎలక్ట్రిసిటీ కొరతమూలంగా వాయిదా పడినవట ఈ కోతవల్ల అనేక అవాంఛనీయ పరిణామాలు రాగలవని పారిశ్రామికులంటున్నారు ఉత్పత్తి తగ్గిపోతుంది; వేలాది కార్మికులు నిరుద్యోగులవుతారు; యంత్రాలపై పెట్టుబడి పెట్టవలసిన విలువైన విదేశీ మారక ద్రవ్యం వృథా అవుతుంది; ప్రభుత్వానికి అమ్మకంపన్ను ఎక్కువ జనాన్ని రాబడులు తగ్గిపోతాయి.

ఒకసారిగా యిలాంటి అసాధారణ స్థితి ఎందుకు వచ్చిందంటే, ప్రభుత్వం సరియైన వివరణయివ్వలేదు అకుకు అందకుండా పోకకు పొందకుండా ఉన్నట్లున్న ప్రభుత్వ వివరణ, విద్యుచ్ఛక్తిశాఖ సంపూర్ణ అసమర్థతకు చిహ్నంగా ఉంది. రెండు సంవత్సరాలుగా తాము హెచ్చరిస్తున్నప్పటికీప్రభుత్వం విని పించుకోలేదని పారిశ్రామికుల ఆరోపణ. పైగా ఉత్పత్తి పరిస్థితి ప్రోత్సాహకరంగానే ఉందని విద్యుచ్ఛక్తి శాఖవారు హామీ యిస్తూ వచ్చారట

తుంగభద్ర హైడెల్ స్కీమూ, తుంగభద్ర-నెల్లూరు హైడెల్స్కీమూ, మంజూరు చేయడంలో జాప్యం అంతా కేంద్రానిదేనని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది కేంద్ర జలవిద్యుత్కమిషన్ వారి ఆలస్యం కొంతట, అటు పిమ్మట. ఉత్పత్తి యంత్రాలను విదేశాలలో కొనుగోలు చేయడానికి కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయడంలో కేంద్రం యింకా ఆలస్యం చేసిందట, సీలేరు ప్రాజెక్టు విషయంలో ఒరిస్సా రాష్ట్రం చూపుతున్న మొండివైఖరివల్ల అక్కడ పని జరగక, సీలేరువల్ల మనం పొందే విద్యుచ్ఛక్తి ప్రయోజనం వెనక్కు పోయిందట, ఈ సంజాయిషీలను చదివి సంతోషించాలో విచారించాలో తెలియదు.

మొత్తంమీద ఒకటి స్పష్టం అయింది: విద్యుచ్ఛక్తి శాఖ వ్యవహారాలు కూలంకషంగా పరిశీలించవలసిన తరుణం వచ్చింది. కేంద్ర జల విద్యుత్ సంస్థవారు తక్షణమే ఒక దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటుచేసి, యీ దిగజారుడు స్థితికి బాధ్యులెవరో నిర్ణయించి, పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు సూచిస్తే కనీసం యిప్పటినుండీ రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త పడడానికి అవకాశం ఏర్పడుతుంది.

గన్నవరం ప్రాంతంలో శ్రీ యం.ఆర్.అప్పారావు పర్యటన

ఆకుగొలను, ఫిబ్రవరి 1

విస్తరాది కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు మరియు కొంతమంది కార్యకర్తలతో కలసి, గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలు చేశారు. ఈ గ్రామంలో ఇటీవలజరిగిన సమావేశపర్చి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కిలపాల సూర్యప్రకాశరావుకు అత్యధిక ఓట్లు ఈ గ్రామంలో లభించునట్లుగా, చూడవలసినదిగా శ్రీ ఆలూరి జగన్నాథరావు శ్రీ ఆలూరి శ్రీరామయ్య, తదితరులు హరిజన, గిరిజన పెద్దలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని రెండు జిల్లాలకు కాంగ్రెసు కే ఓటు వేయించగలమని వాగ్దానాలు చేశారు. ఈ గ్రామంలో యింతవరకు రెండు వర్గాలుండడంవలన, ఒక వర్గం కమ్యూనిస్టులను బలపర్చగలదని కమ్యూనిస్టులు ఆశించారు. కాని వారి ఆశలు నిస్పృహతో విరాళయాయి. తమలోతమకుఎన్నికలేదాలున్నా కాంగ్రెసు అభ్యర్థులను బలపర్చగలమని, ఇరువర్గాలవారి పెద్దలు, నిన్నటి హరిజన, క్రైస్తవులు తదితరులంతా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు హామీఇచ్చి కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి అవిరళ కృషిచేయటానికి పూనుకొన్నారు. కమ్యూనిస్టులకు కించుకోలవంటి తీలాంటి గ్రామములలో కమ్యూనిస్టు సానుభూతిపరులు సహితం, కాంగ్రెసు అభ్యర్థి విజయానికి తోడ్పడుతున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఈ నియోజకవర్గంలో శ్రీకిలపాలకు విజయం తథ్యమని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

పాకిస్తాన్ వైరులతో సుహ్రావర్దీ లాలూచీ

—:(o):—

మాజీ ప్రధానిపై అధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్ ఆరోపణ

ఢాకా, ఫిబ్రవరి 1

మూడు తూర్పు పాకిస్తాన్‌ను తరువాత క్రమంగా దేశమంతటిని విచ్ఛిన్నంచేయాలనే సంకల్పంతో రాజద్రోహ శక్తులతో చేతులు కలిపారని మాజీప్రధాని సుహ్రావర్దీపై అధ్యక్షుడు అయ్యూబ్‌ఖాన్ ఇన్నాళ్ళకి ఆరోపణ చేశారు.

సుహ్రావర్దీ తనకై తానుగా సత్యార్థానికి రాగలదని ప్రభుత్వం ఆశించినదనీ, కాని తాత్సారం అయ్యాంగాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేకూర్చి వారిని కార్యోన్ముఖులుగా చేయవలసిన తరుణంలో అయోమయ ద్రోహదర్శకుల మాంతగా వ్యక్తపరచటంతో ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసినదనీ అయ్యూబ్‌ఖాన్ విలేకరుల గోష్ఠిలో వివరించారు.

సుహ్రావర్దీ ఉత్తముడు, మేధావంతుడు అనీ, కాని పాకిస్తాన్ పట్ల ఆయనకు అంతగా అభిమానం లేదనే తాను భావిస్తున్నట్లు అయ్యూబ్ ఖాన్ అన్నారు. దేశ విభజన జరిగిన సందర్భాన ఆయన పెక్కురకాల వైఖరులతో మెలగాలనీ, చివరకు పాకిస్తాన్‌లో తలదాచుకొనే నిమిత్తం రాగా, అక్రమం ఇవ్వటం జరిగినదనీ. ఇంతలో దురదృష్టవశాత్తూ దేశ ఐక్యత్వం బలహీనం కాగా, ఆయన దానిని బాగా ఉపయోగించుకొన్నారనీ. తూర్పు పాకిస్తాన్‌ను తనకి ఇష్టమొచ్చినట్లు మార్చుకొన్నారనీ అయ్యూబ్‌ఖాన్ వివరించారు

దేశద్రోహ శక్తులతో ఆయనకు పొత్తు ఉన్నదని బాహాటంగా ఆరోపణ చేస్తూ, పాకిస్తాన్‌కు శత్రువులైనవారి మంచితనం, తదితర రూపాలలో సహాయం పొందటానికి కూడా ఆయన వెనుదీసేరకం కాదనీ అయ్యూబ్‌ఖాన్ ఆరోపించారు. కాని రాజద్రోహ శక్తులేవో మాత్రం అయ్యూబ్ పేర్కొనలేదు.

కొత్త వేతనాలపై ప్రభుత్వ ప్రకటనలో లోపాలు

శ్రీ వి.పి. రాఘవాచారి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1

జేపీక్ వేతనంలో కరువుభత్యాన్ని కలిపివేసే విషయంలో తాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సిఫార్సులను పూర్తిగా అలక్ష్యం చేయలేదని తెలుపుతూ వేసు కొన్ని వర్గాలలో ప్రచురితమైన అధికార ప్రకటనపై రాష్ట్ర శాసన మండలి సభ్యుడు శ్రీ వి. వి. రాఘవాచారి ఈ రోజున స్పష్టంగా వ్యాఖ్యానించారు.

తాయింట్ స్టాఫ్ కౌన్సిల్ గత పైనాన్స్ 74 శేడిపాటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రకారం కనీసం 80 నుండి 90 శాతంవరకూ, కొన్ని సందర్భాలలో 100 శాతం మరికొన్ని సందర్భాలలో 120 నుండి 140 శాతం వరకు వేతన వేతనంలో తీరం చేయటం జరిగినది. కాని అలవేసీ అంతా వస్తుత ఉద్యోగుల వేతనాలను సూచిన స్కేళ్ళలోకి మార్చివేయటం అనుసరించిన మార్గంలో వచ్చినవి. ఈ మార్గం ప్రకారం వస్తుత వేతనాన్నికలుపుకొత్తాయి. కలిపిమొత్తం 100 అయినవారికి 10 రూపాయలు, 100 నుండి 17 వరకు ఉంటే దానిని 100 రూపాయలకు కొనివచ్చేందుకు అవసరమైన తక్కువ, 170 పైన ఉన్న వారికి 20 రూపాయల సూచన వేతనాలను నిర్ణయించడంలో తగ్గించవలసి ఉంటుంది. ఈ విధంగా 10 రూపాయలు, 20 రూపాయలు తగ్గించటంలో అసమంజసంగా లేదని 10, 20 కరువుభత్యంతో సమానం కావటం ఉద్యోగులకు కలిగిన లాభం కూడా కావటం జరిగినదనీ, మిగిలిన లాభమల్లా కొత్తవేతనాలలో తరువరి "స్టేజ్" నిర్ణయంలో వ్యత్యాసం మాత్రమే.

శ్రీ మంకర సత్యనారాయణ, శ్రీ కల్లి రాజారావు, తూర్పు గోదావరిజిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ యం. వి. కృష్ణ శ్రీ ఆత్మారాంలు ప్రసంగించారు.

కాంగ్రెస్ ఈ రోజున జరుగుతున్న త్రాగుడు క్రింద తాడుపడి మరణించినందుకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

రాజధానిలో లుముంబా వర్ధంతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కాంగో మాజీ ప్రధాని అమరవీరుడు పాట్రిస్ లుముంబాకు శ్రద్ధాంజలి సమర్పించేందుకు ఇన్న పాయ కాలం న్యూఢిల్లీలో ఒక సభ ఏర్పాటు చేయబడింది.

ఆఫ్రో ఆసియా ప్రసంద వ్యవహారాల సమాఖ్య ఆధ్వర్యమున ఏర్పాటైన ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి రాజేశ్వరీ పెహూజా "స్వేచ్ఛా, స్వాతంత్ర్య సమానత్వాలకొరకు పోరాడే ప్రతి జాతికి మేము చేయగల ప్రతి సహాయం చేస్తాం" అన్నారు.

భారత దేశంలోని బెల్జియం రాయబార వారి డాక్టర్ అర్మాండో పొరెజ్ ఇల్వాత్ ప్రసంగిస్తూ, కాంగోకు విముక్తి స్వాతంత్ర్యం కావాలని లుముంబా పోరాడారని, జాతీయ గీతముతో ఐక్యరాజ్య సమితి దొరికిన స్థలంలో పరదేశీయుల పెత్తనంలో నడిచే ప్రభుత్వానికి అంగీకరించక, తన దేశమునకు పూర్తిగా రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యాలు కావాలని వారు పోరాడారని అన్నారు.

శ్రీ లుముంబా ఆశయములకు అనుగుణంగా కలిసిన ఆ దోపిడీగిరీలేంగా ఎదల కూడా లుముంబా ఎంతో అవలంబించిన పద్ధతులనే సామ్రాజ్యవాద శక్తులు అవలంబించినప్పటికీ అప్పటి అతనే ఇప్పుడూ ఆదర్శమని వారు ప్రయత్నిస్తున్నారని డాక్టర్ ఇల్వాత్ అన్నారు.

సామాజ్యవాదాన్ని సమర్థత్వాన్ని వ్యతిరేకించి లుముంబా ఆశయాలే నేడు ప్రపంచంలో శాంతిని కోరే ప్రతి దేశపు ఆశయాలనుకూడా దాక్కో ఇల్వాత్ అన్నారు.

ఇండోనేషియా రాయబారి శ్రీ ఆర్.ఎమ్. అబ్దుల్ అజీజ్ వెస్టిండీస్ ప్రభుత్వ ప్రతినిధి యర్. మేకర్ ఈ సంధ్రదైరెకర్ శ్రీమతి అమీనా అనపారీ మున్నగువారు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

నల్లగొండ ఫిబ్రవరి 1

1961 జనాభా లెక్కల పేకరణలో సూర్యాపేట మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కృష్ణస్వామి పేవను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం యిచ్చిన "పెన్సను" పతకాన్ని రిపబ్లిక్ దినంలో జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయర్ ఖాన్ బహూకరించారు.

మినిజ సంపదలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి

—:(o):—

నగర చర్చాగోష్ఠిలో శ్రీ పాయ్ అభిభాషణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఖనిజ సంపదను సరిగా వినియోగించుకోకుండా నవనాగరకతను గానీ దేశాభివృద్ధిగానీ సాధించడం దుర్లభమనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

అభివృద్ధి దేశాలయిన అమెరికా, ఇంగ్లండు రష్యాలతో పోల్చిచూపే భారత దేశం వినియోగిస్తున్న ఖనిజ సంపద అత్యల్పమని ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ పరిశ్రమలపై గోష్ఠిని నేడిక్కడ వారంభిస్తూ శ్రీ పాయ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద సమృద్ధిగా ఉన్నదనీ, పారిశ్రామిక ఉత్పత్తిలో రాష్ట్రం అత్యున్నత స్థాయి నందుకొన్నదన్నారు.

ఇనుపరాయి, మ్యాంగనీస్ మొదలైన గనుల త్రవ్వకం కార్యక్రమాలు ప్రాథమిక దశలోనే ఉన్నాయనీ అదిగాక ఉత్పత్తి అవుతున్న ఆ మధ్య పదార్థాలను ఏ పరిశ్రమలు వినియోగించటం కాదనీ, అన్నిటినీ ఎగుమతి చేయడమే జరుగుతున్నదని అన్నారు.

ఖనిజ వాణిజ్యపు అభివృద్ధికి ఖనిజ సంపదను సక్రమంగా వినియోగించు కోవడ అత్యంతావశ్యకమన్నారు.

ఇనుము - ఉక్కు పరిశ్రమకు ఆశ్రయకులైన ఇనుపరాయి, బొగ్గు, సున్నపురాయి మొదలైనవి రాష్ట్రంలో అధికంగా ఉత్పత్తి అవుతున్నాయికాని, నంబు బొగ్గు ఉత్పత్తిమాత్రం కొంతగా ఉన్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో లభ్యమయే బొగ్గుపల్లి బిడ్రాబాలలో కంటె తక్కువ ధరకు ఉత్పత్తి చేయవచ్చు ఇటీవల జరిపిన పరిశోధనవల్ల వెల్లడయిందన్నారు.

ఇప్పుడిప్పుడు నిజస్వరూపం కనుపిస్తున్నది

బ్రిటన్, అమెరికా, విమర్శకులపై నెహ్రూ వ్యాఖ్య

అమృత్‌సర్, ఫిబ్రవరి 1

బ్రిటన్, అమెరికాలలో తనపట్ల గౌరవం ఉండేదనీ, కాని గోవా దర్యతో అదికాస్తా పోయిందనీ ప్రధాని నెహ్రూ విన్నవించుకున్నారు.

నుమారు 4 లక్షల మంది హోజరైన సభలో ప్రసంగిస్తూ, తనపై గౌరవం చూపుతున్న వారి హృదయాలలో ఇంత కాలం అడ్డాలుగా ఉన్న భావాలు గోవాపై సాయుధ దళ్ళు జరపడంతో బహిర్గతమయ్యాయని ప్రధాని అన్నారు.

గోవా సమస్యను శాంతియుతంగా పరిష్కరించలేనప్పటికీ, బ్రిటన్, అమెరికాలు కొన్ని వార్తా పత్రికలూ, ప్రముఖులు కూడా భారతదేశ దర్శనను విమర్శిస్తున్నారని ప్రధాని నెహ్రూ అన్నారు.

నరసింహారెడ్డి మృతికి నార్సింగ్‌లో సంతాప సభ

మెదక్, ఫిబ్రవరి 1

మెదక్‌జిల్లా పరిషత్ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆకస్మిక మరణానికి సంతాపసూచకంగా నార్సింగ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల సభ జరిగింది. ఈ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వర్గీయ నరసింహారెడ్డికి జోహార్లు అర్పించారు.

కోళ్ళ పెంపకానికి విదేశీ సహాయం

—:(o):—

ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ నిశ్చయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1

కోళ్ళ పెంపకం అభివృద్ధికై, విదేశీ సహాయాన్ని ప్రోత్సహించాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది

కోళ్ళ పెంపకం అభివృద్ధికై విదేశీ సహాయాన్ని వినియోగిస్తాం.

ఆ మేరకు కేంద్ర పశుసంవర్ధక శాఖ ఒక కోళ్ళ పెంపక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒక పథకాన్ని రూపొందించింది. ఇందుకు అనుగుణంగా కిలకల గుడ్లు రెండు శిక్షణాలయాలూ ఉత్పత్తి అవుతాయి.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కోళ్ళ పెంపకం జీవ్య పరిశ్రమగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నప్పటికీ, ఎర్రమట్టి వంటి ఇది కుటీర పరిశ్రమగా మాత్రమే ఉన్నది.

వాణిజ్య పరిశ్రమగా దీనిని చేపట్టడానికి అనేక చిక్కులు ఉన్నాయనీ, ముఖ్యంగా మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో చిక్కులు ఎదుర్కోవలసి వస్తున్నదని భావిస్తున్నారు.

మేరకమైన కోళ్ళఉత్పత్తికై ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 5 ప్రాంతీయ కోళ్ళ పెంపక శిక్షణాలయాలు, 269 విస్తరణ కేంద్రాలనూ నెలకొల్పారు.

ఎర్రమట్టి ప్రణాళిక కాలంలో మరో మూడు ప్రాంతీయ శిక్షణ కేంద్రాలు కూడా నెలకొల్పాలని ఆలోచిస్తున్నారు.

సూర్యాపేట మునిసిపాలిటీ ఎన్నికలు

సూర్యాపేట, ఫిబ్రవరి 1

సూర్యాపేట మునిసిపాలిటీకి అధ్యక్షుడుగా డాక్టర్ కె. శ్రీనివాసస్వామి, ఉపాధ్యక్షుడుగా కోడాటి రామారావు ఎన్నికైనారు.

టౌన్సింగ్ ఆఫీసర్ శ్రీ గోపాలరావు ఎన్నికలను పర్యవేక్షించారు. ఎన్నికైన ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులే పోటీ తీవ్రంగా వుంటింది.

సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కొత్త అధ్యక్షి ఉపాధ్యక్షులను అభినందిస్తూ పాలమంది ఉపన్యసించారు.

వివాహితులపై అపనీతి నేరం

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి వివక్షణ విధానం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 1

జాత్యంతర వివాహం చేసుకొన్న దంపతులపై అపనీతి నేరం మోపారు. 21 సంవత్సరాలలోపల స్వేత జాతి యువతి మరో జాతియువ వివాహమాడింది. కాని దక్షిణాఫ్రికా ప్రభుత్వం మాత్రం వీరి వివాహాన్ని గుర్తించలేదు. వారు జాత్యంతర దక్షిణాఫ్రికా శ్వేత జాతివారికి, ఇతరులకు వివాహాలు జరగటాన్ని జాత్యంతర చట్టం నిషేధిస్తుంది. అపనీతి నేరం అరోపించబడిన అందంపతులు సుమారు రెండు సంవత్సరాల క్రితమే అమెరికాలో వలసి ఉంటుంది. ఈ క్రమంలో ఎట్టి జరిమానా చెల్లించుకుకూడా అవకాశం లేదు.

పోలీసర్‌లో వివాహ మహోత్సవ అనంతరం ఆ దంపతులు జర్మన్ వెళ్ళారు.

మధ్య ప్రాచ్యదేశాలలో ఇండియాపై పాకిస్తాన్ దుష్ప్రచారం

కైరో, జనవరి 1

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్, మధ్య ప్రాచ్య దేశాలలోను, పొరుగ ఉన్న ఐరోపా దేశాలలో, ముఖ్యంగా ఇటలీలోని రోమ్ నగరాలలో ఇండియాపై దుష్ప్రచారం చేస్తున్నట్టు కశ్వన ఏయింగా తెలుస్తున్నది

ఈప్రాంత మండలిలో కాశ్మీర్ సమస్యపై జరుగనున్న చర్చలో ఈ దేశాల బలాన్ని సంపాదించ టానికే పాకిస్తాన్ ఈ ఉద్యమం చేపడినదనని ఎరికలిగినట్లు తెలిపినట్టు న్నారు.

ఈ విషయానికి సంబంధించి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ప్రెసిడెంట్ నాజర్‌కు ప్రత్యేక సందేశం పంపినట్టు తెలుస్తున్నది.

ఈ దుష్ప్రచారాల వల్ల ఇక్కడి రాజధాని వర్గాలలో ఎలాంటి సందడులేం కలుగలేదు. ఇందుకు కారణం, పాకిస్తాన్, పాడీ అరేబియాల ఆర్థిక పొయంతో ఇటీవల జరుపబడిన సమావేశమైన ఇస్లాయిక్ కాంగ్రెస్ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అను సంస్థన్నున్న సోషలిజం సిద్ధాంతాలు ఇస్లాంసూత్రాలకు విరుద్ధమని విమర్శిస్తూ చేసిన తీర్మానాన్ని పాకిస్తాన్ బలపరచటమే. కాశ్మీర్ సమస్యపై సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ వైఖరి అధికార పూర్వకంగా ఇంతవరకూ తెలుపకున్నా అధికారులు ఇండియా వైపునిచి వర్తిమన్నున్నట్లు తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం గోవాను స్వాధీనం చేసుకున్నదే పాకిస్తాన్ పెకికూడా ప్రత్యేకంగా ఇంతవరకూ ఇటలీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం స్థానిక పత్రికలకు ప్రకటనలు నందించింది.

జనగామ సమితిలో ఉత్తమ గ్రామంగా కోమండ్ల ఎన్నిక

జనగాం, ఫిబ్రవరి 1

వన్నుల పనులు విషయంలో సమితి స్థాయిలో జరిగిన జనాభా పోటీలలో జనగాం పంచాయితీ సమితిలో ఏడు గ్రామ పంచాయితీలు పాల్గొన్నాయి.

వరంగల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రత్నం, వరంగల్ డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ జనగామ బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్లతో కలిసి ఈ గ్రామములో పర్యటన చేశారు.

పోటీలో పాల్గొన్న గ్రామములోన కోమండ్ల గ్రామం ఉత్తమ మైనదిగా నిర్ణయించబడింది. ఈ గ్రామంలో 1961 62సం వత్సరమునకు విధించబడిన పూర్తి ఎన్నుబడ్డియు పనులు కాకుండ గ్రామంలో చాకధరల దుకాణం, సహకార పరపతి సంఘం, గ్రామీణ లైబ్రరీ, గ్రంథాలయము, రేడియో, విద్యుచ్ఛక్తి మంచినీటి బావులు, పాఠశాల భవనము మరమ్మతు రాగ్రామమున గల సౌకర్యములన్నియు ఏర్పాటు చేయబడినవి. పోటీలో పాల్గొన్న యితర గ్రామములు వెలది, కుడుచేర్ల గొల్లపల్లి, యిలమల, గ్రామములలో కూడా 1961-62 సంవత్సరము ఎటువిధించబడిన పనులన్నియు పూర్తిగా పనులు చేయబడ్డాయి.

గుజరాత్ గృహనిర్మాణ సంఘానికి ఎల్ ఐ సి ఋణం

రాజకోట, జనవరి 31

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గుజరాత్ గృహనిర్మాణ సంఘం తన గృహనిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు గాను జీవిత బీమాకార్పొరేషన్ కోటి రూపాయల ఋణాన్ని ఇస్తుంది.

ఆకాశవాణి

శనివారం
3-2-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6.30 సుప్రభాతం 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరాలు 7.00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శకలం 7.30 (విజయవాడ రిలే 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు, 8-30 బృందగానం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమము 1-00 సమితాంజలి (విజయవాడ నుండి రిలే) 1-30 లలిత సంగీతం : ఎమ్. వెంకటగోపాలన్ 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాదు. మి పరి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ మి పరి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5.45 బాలానందం పిల్లల కార్యక్రమము 4-15 ప్రసార సమాప్తి

6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6 15 కన్నడ శోకలకు 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రసంగం (ఉర్దూ) 7-30 విజయవాడ పరి 7-40 అతుకిక్ హిందీ కార్యక్రమ ప్రేమశేవిడ్ రూన్ 7-50 విరామ సంగీతం 7.55 (శోకల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-00 "సచిత్రవ్యాపారి" సమకాలీన్ప్రదర్శిపై ఇంగ్లీషులో ప్రసంగం 8-10 విరామ సంగీతం 8-15 వాద్య సంగీతం 8-30 రేడియో వార్తా ప్రసారం 8-40 విరామ సంగీత 8-45 ప్రత్యేక విషయాల వార్తా సమీక్ష ప్రసంగం 9-00 ఆంగ్లమున వార్తలు 9-10 ఉర్దూలో వార్తలు 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము విదూషి బిరజ్ మహారాజ్ (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60 12 మీ (4990 కిలోహెర్జ్)

ఉ 6 30 హైదరాబాద్ ఎ పరి 7-45 ప్రసారసమాప్తి

(ప్రసారము 1 (తరువాయి)

49 02 మీ (6120 కిలోహెర్జ్)

8 00 హైదరాబాదు ఎ పరి 8 45 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలోహెర్జ్)

మ॥ 11 40 హైదరాబాద్ ఎ పరి 12-10 ఎ ఆర్. వెంకటరామన్ 12-30 హైదరాబాద్ ఎ పరి 2-00 ఎ ఆర్. వెంకటరామన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

3.45 హైదరాబాద్ ఎ పరి 4-15 ప్రసార సమాప్తి

సా॥ 6-00 హైదరాబాద్ ఎ పరి 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ పరి 7.40 పాడేకోర్ సుగమ సంగీత 8-00 హైదరాబాద్ ఎ పరి 9 15 రాత్రి వాతావరణము పరి 9-30 హైదరాబాదు ఎ పరి 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శకలం 7-30 పల్లవి కృష్ణమూర్తి భాగవతులు 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 "వనితావాణి" 1-30 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 బొమ్మరిల్లు పిల్లలకు 3-00 వాతావరణ సూచన, ప్రసార స

సూర్యనారాయణమ్మ హత్యకేసు:

ఆభరణాలు స్వాధీనం చేసుకొన్న తీరు

పంచ్‌సాక్షి వెంకటసుబ్బయ్య వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 1

గత నెల 29వ తేదీ నుంచి జరుగుతున్న సూర్యనారాయణమ్మ హత్యకేసు విచారణలో నేడు ప్రాసిక్యూషన్‌కు చెందిన 8 మంది సాక్షులను పరీక్షించటం జరిగింది.

సంఘటనాధికారులో ఒకరైన శ్రీ ఆర్. వెంకటసుబ్బయ్య (స్థానిక హోటల్ యజమాని)ను సుదీర్ఘంగా విచారించటం జరిగింది. కేసును దర్యాప్తు చేసున్న కె. పి. బ్రాంచి పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రామచంద్రన్ తన కోసం కిటుకరంగా తాను డి. యస్. పి. కార్యాలయానికి వెళ్ళినట్లు సాక్షి వెంకటసుబ్బయ్య పేర్కొన్నాడు. డి. యస్. పి కార్యాలయంలో తాను, శ్రీ నజీ అనే మరో హోటల్ యజమానిని డిప్యూటీ కలెక్టర్ శ్రీ యార్ ఖాన్‌ను చూచినట్లు సాక్షి వివరించాడు. ఆ సాక్షి ఇంకా క్రింది వివరాలను పేర్కొన్నాడు. నిందితుని వాగ్మూలాన్ని దర్యాప్తు జరుపుతున్న అధికారి లిఖితపూర్వంగా పెట్టబడిన విషయాలను తాను చదివి వినిపించాడు. నగలను వస్త్రాలను తాను దాచిపెట్టిన స్థలాని తీసుకొని వెడతానని నిందితుడు తమముందు పేర్కొన్నాడు.

దాచిన వస్తువుల జాబితా వివరాలకి దారితీసిన సమాచారం తెల్పుతూ నిందితుడు పేర్కొన్న వివరాలు తనకు జ్ఞాపకంలేవని ఆ సాక్షి అన్నాడు. కాని బంగారుగాజులను తాకట్టుపెట్టిన దుకాణం చూపగలనని నిందితుడు అన్నట్లు విషయం తనకు జ్ఞాపకం ఉన్నట్లు కూడా ఆ సాక్షి చెప్పాడు.

శ్రీ పజీ, శ్రీ యార్ ఖాన్, దర్యాప్తు జరుపుతున్న అధికారి, తాను నిందితుడు దూరి చూపిన ఆతని ఇంటికి వెళ్ళామని, అతని భార్యకలుపుకొని వచ్చామని సాక్షి వివరించాడు. నిందితుడు తమ ఇంటి స్నానాల గదిలో ఒక గుంటను చూపి, త్రవ్వి, జేబు ఉమాలు కవరును ఉంచి కట్టిన మూటను బయటికి తీసాడని, నిందితుని సంతకం కలిగి ఉన్న ఆ కవరులో బంగారంతో చేసిన ఒక నెక్‌లెస్, గాజులు, చెవుల దుద్దులు బయట పడ్డాయని, అనగలను దర్యాప్తు జరుపుతున్న అధికారి స్వాధీనపరచుకొన్నారని సాక్షి వివరించాడు. అన్నటికే చీకటివడ్డదని సాక్షి పేర్కొన్నాడు.

మరునటోజు ఉదయం శ్రీ రామచంద్రన్ తిరిగి తనకోసం కబురుచేశారని, తిరిగి నిందితుడు దారితీయగా తామంతా హుస్సేన్‌సాగర్ చెరువుదగ్గర వెళ్ళామని, రెండు బస్‌కవరులను గోతంలో ఉంచి రాయి కట్టి తాను పడవేసినచోటును నిందితుడు చూపాడని, అతాక్షి పేర్కొన్నాడు.

కొండంత ఈతగాళ్ళు నీటిలోమునిగి, నిందితుడు పడవేసిన గోనెసంచీకోసం వెతకటం తాను చూచానని, ఈతగాళ్ళు అనంచీ జాడను కనుగొన లేకపోవటంతో ఆ గడచిన తర్వాత అక్కడినుంచి వెళ్ళామని సాక్షి పేర్కొన్నాడు.

డిసెంబర్ 12వ తేదీ ఉదయం తిరిగి తనకోసం దర్యాప్తు జరుపుతున్న అధికారి కబురంపగా వెళ్ళానని, కాని డిప్యూటీ కలెక్టర్ శ్రీ యార్ ఖాన్ రాలేదని, సాక్షి వెంకట సుబ్బయ్య పేర్కొన్నాడు. తాను బంగారు గాజులు తాకట్టు పెట్టిన సరయ్య దుకాణాకి తీసుకు వెడతానని నిందితుడు తనతో అన్నాడని, సరయ్య అనగలను కిషనలాల్ అనే మరొక్క వ్యక్తి, పద్మకుదన బెట్టగా, తాముంతా రెండో దుకాణానికి వెళ్ళామని, నగలను భాగా వున్నకాలను స్వాధీనం చేసుకోవటం జరిగినదని సాక్షి వివరించాడు.

తరువాత నిందితుడుతమ సందర్శనిఅపిడోర్లులోని కడ్డీకువాడ్ స్టోర్స్ వద్దకు తీసుకొని వెళ్లి తనకు కత్తిని అమ్మిన వ్యక్తిని ఆ దుకాణంలో ఒక వనిలాని చూపించాడని, ఆ మీదట, తనకు రెండు బుష్ షర్టులను కుట్టిపెట్టిన దర్జీని కాంపల్లిలో చూపాడని, సాక్షి వివరించాడు.

తరువాత నిందితుడు పంజగుట్ట సిఐడి ఆనుకతికొనిపోయినన్ననతిచేలగాయానికి కట్టుకట్టిన కాంపౌండర్‌ను చూపాడని, సాక్షి వివరించాడు.

నిందితుడు తిరిగి దారితీసి తనకు కీలాన పరకులు అమ్మిన రెండవ వర్తకుడిని చూపాడని సాక్షి పేర్కొన్నాడు. తిరిగి దిసెంబర్ 13వ తేదీన అంతకుముందు స్వాధీన పరచుకొన్నగలను శ్రీ అయ్యవరాజుకు చూపిన సమయంలో కూడా తనను నిలిపించినట్లు సాక్షి పేర్కొన్నాడు, ఆ నగలు తన భర్తవేనని అయ్యవరాజు గుర్తించాడనికూడా సాక్షి పేర్కొన్నాడు.

హుస్సేన్‌సాగర్ చెరువులో నుండి దిసెంబర్ 16వ తేదీ నాడు ఒక ఈతగాడు గోనెసంచిని వెలికితీసిన సమయానికికూడా అధికారులు నిలిపించినట్లు సాక్షి పేర్కొన్నాడు.

వెంకటసుబ్బయ్య క్రాస్ ఎగ్జామినేషన్ రేపుకూడా సాగుతుంది.

ఏనిన నగర మేజిస్ట్రేట్ జమాఉద్దీన్ సాక్ష్యమిస్తూ దిసెంబర్ 11వ తేదీ ఉదయం నిందితుని తమముందు హాజరు పరచారని చెప్పాడు.

పరకుల దుకాణానికి చెందిన నరేంద్ర సాక్ష్యమిస్తూ నిందితుడు నాఇగేళ్ళమంచి తనకు తెలిసినట్లు చెప్పాడు. నిందితుడు తన దగ్గర సామాన్ కొనేవాడని. దిసెంబర్ 6వ తేదీ నాడు 289 రూపాయల బాకీ తీర్చాడని కొద్ది మొత్తం మాత్రం ఇంకా మిగిలి ఉందేని అ మర్నాడు మళ్లీ అరువు తీసుకొని వెళ్ళాడని 48 రూపాయలు ఇంకా ఇవ్వటికి బాకీ చెలించ వలసి ఉన్నదని చెప్పాడు.

టైలర్ రాజారావు, ఏడవనగర్ మేజిస్ట్రేట్ కోర్టులో బెచి క్లార్కు, కిషియా వారీ స్టోర్ యజమానులు ఒకరైన ఎల్. దిలవరి కూడా సాక్ష్యం ఇచ్చారు.

'బేసిక్ విద్యావిధానాన్ని పునరుద్ధరించాలి'

ఇక్కడజరిగినగోష్ఠిలో సభ్యుల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

అఖిల భారత బేసిక్ విద్య అయిదవ దశాబ్ద ఉత్సవాలు నేటితో ముగిశాయి. విద్యా పరిశోధన సంస్థానాన్ని బేసిక్ విద్యపై వై. యం. సి. ఎ. హాలులో ఒక గోష్ఠిని నిర్వహించారు. బేసిక్, సాంఘిక విద్య మాజీ ప్రత్యేకాధికారి శ్రీ డి. ఎల్. ఆనందరావు ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

